


# స్వార్థజీవి

◆ ఎమ్. త్రినాథ్ ◆

**విధి ఎంత బలీయమైనది! నిజంగా స్పందనను మళ్లీ చూస్తాననుకో లేదు. చూసినా ఈ పరిస్థితులలో....**

ఆమె ముందు దోషిలా నిలబడడం... ఓహ్... ఊహించనైనా లేదు. స్పందన నాపై ఎంక్వైరీ ఆఫీసర్‌గా వస్తుందని, తన ముందే నేను చేసిన తప్పులకు సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదు. తన తప్పులను కప్పి పుచ్చుకోవడం కోసం తనకు తెలిసిన చిట్కాలను ఉపయోగించే అవకాశం కూడా లేకుండా పోయింది. డిపార్టుమెంట్‌కు, దేశానికి, ప్రజలకు ఎంత నష్టం కలిగించినా ఎవరిని ఏ విధంగా తృప్తి పరచాలో తనకు తెలుసు కాబట్టి ఇన్నాళ్లు తన ఆటలు సాగాయి. కానీ ఈ సస్పెన్షన్, ఎంక్వైరీ ఊహించనిది. ఇవన్నీ ఒక ఎత్తయితే స్పందన తన మీద ఎంక్వైరీ ఆఫీసర్‌గా వస్తుందని నిజంగా కలలో కూడా ఊహించలేదు. స్పందన ఇంత ఎత్తుకు ఎదిగిందా... అతని మనసు వరివరి విధాలుగా ఆలోచిస్తుంది.

అతని పేరు సాగర్. ఆర్ అండ్ బిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా చేస్తూ వుండేవాడు. నిజాయితీ లోపం వల్ల అతని ఆధీనంలో జరిగిన కొన్ని కట్టడాలు స్వల్పకాలంలో కూలిపోవడంతో అతన్ని సస్పెండ్ చేసి, అతని మీద ఎంక్వైరీ వేసింది రాష్ట్రప్రభుత్వం. ఎంక్వైరీ ఆఫీసర్‌గా వచ్చింది మరెవరో కాదు. అతనికి స్వయానా మరదలు.

ఎంక్వైరీ ఎలా పూర్తయ్యిందో తెలియదు. ఇంటికి వచ్చి అన్యమనస్కంగా కూర్చుని గతంలోకి వెళ్ళిపోయేడు సాగర్.

"అత్తయ్యా! బావొచ్చేడు" ఇంటి ముందాగిన రిక్షా చూసి చెంగున లోనికి పరిగెత్తిందో మెరుపు తీగె.

"ఆ పిలుపు తనకి వినిపించడంతో, ఎవరీ అమ్మాయి. అమ్మని అత్తయ్యా అని పిలుస్తుంది. ఎవరైతేనేంలే... బ్యూటిఫుల్‌గా వుంది" అనుకున్నాడు సాగర్.

"ఇదేనా బాబూ రావడం..."

"అవునమ్మా..."

"స్పందనా... స్పందనా... రావే బయటికి... అంత సిగ్గెందుకే బావ దగ్గర..."

"అమ్మా... స్పందన ఎవరు" ఆత్రంగా ప్రశ్నించేడు సాగర్.

"ఎవరేంట్రా... మీ సుందరం మావయ్య కూతురు. హైద్రబాద్‌లో వుంటున్నారుగా. చాన్నాళ్ళయ్యింది ఇక్కడకొచ్చి. మర్చిపోయుంటావు..."

◆ ◆ ◆

**స్పందన వంటి మరదలు ఉన్నందుకు ఎంతో గర్వంగా ఫీలయ్యాడు సాగర్.**

◆ ◆ ◆

నెమ్మదిగా బయటకు వచ్చింది స్పందన.

"ఇదిగోనే... నీ సాగర్ బావ... వెళ్ళి స్నానానికి నీళ్లు పెట్టు" సాగర్ వాళ్లమ్మ గారు ఆజ్ఞాపించేరు.

"ఓహ్... స్పందన. పేరుకు తగ్గట్టుగానే అమెను చూస్తే స్పందించని మనస్సుండదు. అద్భుత సౌందర్యం. ఆ కళ్లు, కొనదేరిన ముక్కు ఎర్రని పల్చటి పెదాలు ఏ మగాణ్ణి పిచ్చెక్కించవు" అతని మనస్సు స్పందన కోసం తపించ సాగింది.

స్నానం చేసి భోజనానికి కూర్చున్నాడు సాగర్. అన్నం వడ్డిస్తున్న స్పందనను చూస్తుంటే అతని మనస్సు నిలవడం లేదు.

ఈ సౌందర్యరాశి నా మరదలా... అందాలన్నీ కలబోసుకున్న ఆ సొగసును చూస్తూ... ఆ అందమైన ముఖారవిందాన్ని, అనురాగాన్ని పంచే ఆ కళ్లను చూస్తూ... ఎన్ని యుగాలైనా గడిపెయ్యొచ్చు. అతనిలోని భావాలు సాగరాలై అతన్ని ముంచేస్తున్నాయి. స్పందన వంటి మరదలు వున్నందుకు ఎంతో గర్వంగా ఫీలయ్యేడు సాగర్ ఒక్కసారి. కానీ అంతలోనే అతని ఆలోచనలకు అంతరాయం కల్పిస్తూ పద్మ జ్ఞాపకం వచ్చిందతనికి.

పద్మ, సాగర్ క్లాస్‌మేట్. సాగర్ అంటే ఎంతో ఇష్టం. అతనికి కూడా పద్మంటే ఇష్టమే. పద్మ కూడా అందంగానే ఉంటుంది. కానీ... స్పందన ముందు ఎంతమంది పద్మలైనా దిగదుడుపే. అయితే పద్మకున్న ఆస్తిపాస్తులు మాత్రం స్పందనకు లేవు.

ఇలా సాగుతున్నాయ్ సాగర్ ఆలోచనా కెరటాలు.

ప్రయాణంలో అలసి వచ్చేడేమో భోజనం తర్వాత సుఖంగా నిద్రపోయేడు సాగర్.

◆ ◆ ◆

**ఆమె ఎర్రటి పెదాలను తమకంతో అందుకుని గట్టిగా మూయాలని అనుకునేంతలో...**

◆ ◆ ◆



మెలకువ వచ్చేసరికి సాయంత్రం అయిదు గంటలు అయ్యింది. ముందు గదిలో అద్దం ముందు నిలబడి స్పందన తల దువ్వుకుంటుంది.

"స్పందనా"

"అప్పుడే లేచేవా... ఏం కావాలి బావా..."

"నువ్వే కావాలి" అనబోయి...

"ఏం చేస్తున్నావు"

"కనబడ్డం లేదూ... తల దువ్వుకుంటున్నాను" వచ్చే నవ్వును ఆపుకుంటూ అంది.

వసంతం విరిసినట్లుంది ఆమె నవ్వుతూ వుంటే.

"అబ్బా... అదికాదు... ఏం చదువుతున్నావూ అని..."

"ఓ... అదా... ఇంటర్మీడియట్ సెకెండియర్..."

"అవునూ... అమ్మా... నాన్నా ఎలా వున్నారు."

"వచ్చి ఇంతసేపైతే అమ్మా నాన్నల గురించి ఇప్పుడా అడగడం" చిరుకోపంతో అంది.

"ఏం చెయ్యను మి. నీ అందం నా నోట మాట రానీయడం లేదు. నీ సౌందర్యోపాసనతోనే ఉదయం అంతా గడిచిపోయింది. తప్పంతా నీదే" కవ్విస్తూ అన్నాడు సాగర్.

ఆ మాటలకు స్పందన లేతమనసు గాల్లో



## ఇద్దరుపిల్లల తండ్రిని పెళ్ళిచేసుకోబోతోంది!

దక్షిణాది నుంచి ఉత్తరాదికి వెళ్ళి గొప్ప నటినవ్వాలనుకొంది స్వప్న. కానీ ఆ స్వప్నాలు ఫలించలేదు. ఆ మధ్య అనిల్ శర్మ, రాజకిరణ్ లతో ప్రేమాయణం జరిపిందని వినికిడి. ఇప్పుడు ఆమె, విడాకులు పొంది, ఇద్దరు పిల్లలున్న 'రమణ్ ఖన్నా'ను పెళ్ళిచేసుకొనే ఆలోచనలో ఉందట. ఎవరికి ఎక్కడ, ఎవరితో రాసుందో ఎవరు చెప్పగలరు?



## అవార్డు ప్రభావం!

మిథున్ చక్రవర్తి'కి ఉత్తమనటుడిగా అవార్డు వచ్చినప్పటి నుంచి అతని లెవెలే మారిపోయింది. అతనికి మనదేశంలోంచే కాదు విదేశాల్లోంచి కూడా ఎన్నో ఫోను కాల్స్ వస్తున్నాయి. అభిమానులు, సహనటులు, స్నేహితులు ఒకరేమిటి ప్రతీవారు అతనివి అభినందించేవాళ్ళే. అన్నట్టు 'దామిని' చిత్రం ద్వారా ఉత్తమ నటుడిగా అవార్డు పొందిన సన్నీడియోల్ కూడా అతనికి ఫోన్ చేసి అభినందించడం విశేషమే!

తేలిపోయింది. సిగ్గుతో చెక్కిళ్లు ఎర్రబడగా, గర్వం ఆమె కళ్లల్లో నాట్యమాడింది.

ఆ రోజు సాగర్ వాళ్లమ్మ గారూ వంటింట్లో వున్నారు. స్పందన ఆమెకు సాయం చేస్తుంది.

"స్పందనా" గట్టిగా పిలిచేడు సాగర్.

"వెళ్లమ్మా... బావ పిలుస్తున్నాడు"

"ఏం కావాలి బావా" అమాయకంగా గదిలోకి అడుగు పెట్టింది.

ఆ క్షణం కోసమే ఎదురు చూసిన సాగర్ గబుక్కున ఆమెను దగ్గరకు తీసుకొని గాఢంగా కౌగిలించుకున్నాడు. ఆమె మెత్తని వక్షద్వయం అతని కోరికలను రెచ్చగొట్టసాగింది. అతని ఉక్కు కౌగిట్లో ఉక్కిరి బిక్కిరౌతున్న ఆమె విడిపించుకోవాలని విశ్వప్రయత్నం చేస్తుంది.

ఆమె ఎర్రటి పెదాలను తమకంతో అందుకొని గట్టిగా మూయాలని అనుకునేంతలో...

బావా... అత్తయ్య...

నెమ్మదిగా స్పందన ఉన్న గదిలోకి వెళ్లేడు.

స్పందనా...

అతన్ని చూసి తత్తరపడిందామె.

"కోపం వచ్చిందా"

మౌనం...

నువ్వంటే నాకు చెప్పలేని ప్రేమ. నిన్ను చూస్తుంటే, నా మనస్సు కంట్రోలు దాటిపోతుంది. నిజం స్పందనా అందుకే ఆవేళ అలా...

మళ్లీ మౌనం..

మాట్లాడవా...

"బావా నువ్వంటే నాకూ ఇష్టమే... కానీ పెళ్లి కాకుండా ఇలాంటివి నాకు ఇష్టం వుండవు."

ఆమె మాటలు అతనికెంతో నంతోషానిచ్చేయి.

దగ్గరగా వెళ్ళి ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొని, చెయ్యి మీద చిన్న ముద్దు పెట్టాడు

◆◆◆

**బావా, నువ్వంటే నాకూ ఇష్టమే! కానీ... పెళ్ళి కాకుండా ఇలాంటివి నాకు ఇష్టం వుండవు.**

◆◆◆

కంగారుగా విడిచిన సాగర్‌ను ఒక్క తోపు తోసి బయట పడింది, అదిరే గుండెలతో స్పందన.

అనాటి అనుభూతి అతన్ని నీడలా వెంటాడుతూనే వుంది. స్పందన ఏలా ఫీలయ్యిందో... ఏమనుకుంటుందో... ఆమే ఫీలింగ్స్ కోసం రెండ్రోజులు వెయిట్ చేసేడు సాగర్. కానీ అతన్ని తప్పించుకొని తిరగసాగిందామె అప్పటి నుండి.

సాయంత్రం ఆరు గంటలు అయ్యింది. పక్కింటి మీనాక్షమ్మ గారి కోడలికి కడుపులో విపరీతమైన నొప్పిరావడంతో వాళ్లకు తోడుగా సాగర్ వాళ్లమ్మగారూ కూడా హాస్పిటల్‌కు వెళ్లారు.

ఇంట్లో సాగర్, స్పందనా...

ఏకాంతం...

సాగర్‌కి ఇదొక అపూర్వ అవకాశంగా అనిపించింది. కోరికలతో అతని శరీరం స్పందన కోసం తహతహ లాడుతుంది. స్పందన సౌందర్యాన్ని ఆస్వాదించాలి. స్పందన నా సొంతం కావాలి. అతని ఆలోచనలు అతని మెదడు తినేస్తున్నాయ్.

సాగర్.

స్పందనకేదో తీయని అనుభూతి, ఒళ్లంతా పులకరించింది. కానీ వాస్తవంలోకొచ్చింది.

"బావా... నన్నర్థం చేసుకోలేవా"

"నువ్వే నన్నర్థం చేసుకోవడం లేదు. ఈ గుండె లయలు విను. స్పందనా... నా స్పందనా అని ఎలా ఘోషిస్తుందో... నా హృదయ స్పందనవు నీవు. ఇంకా అనుమానం వుంటే... రా... ఈ గుండెల్ని కోసెయ్. దానిలో నీ రూపే నిండి ఉంటుంది. నా శరీరం నుండి చిందే ప్రతి రక్తపు బొట్టు నీకోసం ఎలా పరితపిస్తుందో చూడు..."

అతని మాటలకు స్పందన మనస్సు ఆనందంతో గంతులెయ్యసాగింది. అతని పట్ల అనురాగం, ప్రేమ అనంతంగా పెరిగిపోయాయా క్షణంలో...

స్పందన కళ్లల్లో ఆనందపు హరివిల్లును పసిగట్టిన సాగర్ ఇదే సమయమని ఆమెను తన బాహువుల్లో బంధించి, మత్తుగా తేలిపోతున్న ఆమె కనురెప్పలపై సన్నగా ముద్దాడేడు. అదురుతున్న ఆమె ఎర్రటి పెదాలను మెల్లగా అందుకున్నాడు.

ఆమె గుండెలు అదురుతున్నాయ్. నరాలు జివ్వుమంటున్నాయ్. మత్తు మత్తుగా ఏదో లోకాలలో తేలిపోతుందామె. పద్దెనిమిది వసంతాల ఆమె యవ్వనం పడగ విప్పింది. ఆమెలో వివేకం నశించింది.

వాస్తవాన్ని మరచిన ఆమె, భవిష్యత్తుని ఆలోచించే పనే చేయలేదు.

ఆ సుఖాన్ని ఇంకా అనుభవించాలన్న కోరికతో ఆమె, సాగర్‌ను గట్టిగా అల్లుకుపోసాగింది. సాగర్ ధృడమైన బహువుల్లో ఆమె కరిగి పోసాగింది. ఆమె మెత్తని శరీరం అతనిలోని వాంఛల్ని మేల్కొలుపుతున్నాయ్. ఆమె అందాలను ఇంకా అందుకోవాలన్న ఆశతో అతని చేతులెక్కడెక్కడో తడుముతున్నాయ్. అతని ముఖం ఆమె ఎత్తైన అందాలతో దోబూచులాడసాగింది.

బాహ్య ప్రపంచానికి దూరంగా, ఇద్దరూ ఒక్కరిగా, గాలి కూడా వారి మధ్య చొరవడనీయని విధంగా శృంగార సామ్రాజ్యాన్ని నిరంకుశంగా పాలించేరు.

వేడి నిట్టూర్పులతో అలసిన వారి ముఖాలపై చెప్పలేని తృప్తి, ఆనందం.

అలా అవసరం తీర్చుకున్న సాగర్ ఉద్యోగం రావడంతో మళ్ళీ స్పందనను కలిసే పని చెయ్యలేదు. స్పందనను పెళ్లి చేస్కోమ్మని వాళ్లమ్మగారు ఎంత మొత్తుకున్నా, స్పందన నుండి ఎన్ని వుత్తరాలు వచ్చినా పట్టించుకోలేదు సాగర్.

గతం నుండి వర్తమానం లోకొచ్చేడు, సాగర్.

"స్పందనకు చేసిన ద్రోహానికి కనీసం ఇప్పటికైనా ఆమెకు క్షమాపణలు చెప్పాలి. కనీసం మనిషినైనా అనిపించుకోవాలి. ఆమెకు చేసిన అన్యాయానికి పద్మ రూపంలో ప్రాయశ్చిత్తం చాలాసార్లు అనుభవించేడు సాగర్. పద్మకసలే అనుమానం, డబ్బున్నదని గర్వం. ఈ రెండూ సాగర్ మానసిక శాంతిని దూరం చేసేయి. డబ్బు చుట్టూనే ప్రపంచం తిరుగుతుందని, డబ్బే సర్వస్వమని భావించి, దాన్ని సంపాదించడం కోసం ప్రక్కదార్లు తొక్కి చివరికి ముద్దాయిలా స్పందన ముందే ఎంక్వైరీ కోసం నిలబడవలసి వచ్చింది

"స్పందనకు క్షమాపణలు చెప్పాలి. యస్... ఇప్పటికైనా ఆమె దృష్టిలో కనీసం మనిషిగానైనా మిగలాలి" అనుకొని స్పందన వుంటున్నా ఇంటివైపు నడక సాగించేడు సాగర్.

"అమ్మగారు మేడ మీదున్నారు. అలా కూర్చోండి... ఎవరొచ్చేరని చెప్పాలి" వని పిల్ల అడిగింది.

మేడ మెట్లు దిగుతూ స్పందన...

అప్రయత్నంగా లేచి నిల్చున్నాడు సాగర్.

"అమ్మగారూ... మీ కోసం ఎవరో వచ్చేరు..."

మెట్లపై నుండి ఒక్క క్షణం చూసింది స్పందన సాగర్ వైపు. సాగర్ ఆమె వైపు, ఆమె ముఖం వైపు చూడలేకపోతున్నాడు.

స్పందన అతని ముందు ఎంతో ఎత్తులో

◆◆◆

**స్పందన లేత మనస్సు గాల్లో తేలిపోయింది. సిగ్గుతో చెక్కిళ్ళు ఎర్రబడ్డాయి.**

◆◆◆

నిలబడింది.

"ఈ అంతస్థే అందరి జీవితాలను నాశనం చేసి మనశ్శాంతిని దూరం చేసింది. నన్ను నీనుండి దూరం చేసింది. దానికి కారణం కూడా నేనే" అతని మనస్సు పశ్చాత్తాపంతో విలవిలలాడింది.

స్పందనా... స్పందనగారూ...

ఎలా పిలవాలో... ఎలా మొదలు పెట్టాలో తేల్చుకోలేకపోతున్నాడు.

"స్పందనా... నన్ను క్షమించు. నా వుద్యోగం కోసం నీ దగ్గరకు రాలేదు. నీకు నేను చేసిన ద్రోహానికి, నీ మనసుకు చేసిన గాయానికి నీకు క్షమాపణలు చెప్పి ఈ గుండెలపై బరువును, దించుకుందామని వచ్చేను స్పందనా" అంటూ వెనుదిరిగేడు సాగర్.

"సాగర్ ఇన్నాళ్ళైనా నీలో స్వార్థం పోలేదు. నాకోసం గానీ, నా మనస్సుకు ఊరట కల్గించడం కోసం గాని నీవు క్షమాపణలు చెప్పలేదు. నీ కోసం, నీ గుండెల్లో బరువు దించుకోవడం కోసం చెప్పేవన్నమాట. ఎంతటి స్వార్థపరుడివి సాగర్ అనుకోకుండా వుండలేకపోయింది" స్పందన. ◆



## "అశోక్ కుమార్" తెలివితేటలు!

సీనియర్ నటుడు 'అశోక్ కుమార్' ఈనాడే కాదు, ఆనాటినుంచి పిసినారితనంతో ప్రవర్తిస్తూ వస్తున్నాడు. తన పబ్లిసిటీ కోసం తనను అందరూ మెచ్చుకోవాలని అప్పుడప్పుడూ పార్టీలు ఇస్తుండేవాడుల పార్టీలో పత్రికల వారికి స్నేహితులకి 'ఇండియన్ విస్కీ' ఇచ్చి ప్రముఖులకు, ప్రాణస్నేహితులకు 'ఇంపోర్టెడ్ స్కాచ్'ని అందించేవాడట. కానీ చాలామంది విస్కీని వదిలేసి స్కాచ్‌ని ఫినిష్ చేసేవారట. దానికి ఉపాయంగా విస్కీల సీసాలలో స్కాచ్‌ని, స్కాచ్ సీసాలలో విస్కీని పోసి సర్వ్ చేయించేవాడట!



## రమ్యకృష్ణ యమ బిజీ!

అందచందాలు ప్రతిభాపాటవాలతో మోడలింగ్ నుండి సినీ అరంగేట్రం చేసి పైకొచ్చిన తారగా రమ్యకృష్ణకు చెప్పుకోదగ్గ అవకాశాలు రాకపోయినా ఇప్పుడు పస్త చిత్రాల కథానాయికగా విజయం సాధించడంతో హిందీ రంగంలో 'పరంపర' ద్వారా కూడా నెగ్గుకొచ్చింది. భవిష్యత్తులో హిందీ చిత్ర సీమలో నెంబర్‌వన్ కథానాయిక కానున్నానని ఎంతో ధీమాగా చెప్పింది. చూద్దాం!

— మానేపల్లి సంపత్ బాలకృష్ణ.